క్లుప్తంగా

సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడులు

పెదపూడి: సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించొచ్చని మండల వ్యవసాయశాఖాధికారి ఏఓ మణిదీప్ అన్నారు. పెదపూడిలో శనివారం ఆయన వరి పొలాలను పరిశీలించి రైతులకు సస్యరక్షణ చర్యలపై సూచనలిచ్చారు. సాగులో భూసారాన్ని కాపాడుకుంటూనే వ్యవసాయం చేస్తే మంచి ఫలితాలు చవిచూడొచ్చన్నారు. వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు పాటిస్తే పొలాన్ని ఆశించే చీడపీడల నుంచి పంటను సంరక్షించుకోవొచ్చని చెప్పారు.

పూర్తయిన సచివాలయ నిర్మాణ పనులు



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న బలభద్రపురం సచివాలయం-1 భవనం

బిక్కవోలు: మండలంలోని బలభద్రపురంలో రూ.40 లక్షలతో నూతనంగా చేపట్టిన రెండంతస్తుల సచివాలయం-1 నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి చేతుల మీదుగా భవనాన్ని ప్రారంభించనున్నారు.

నేడు రంగాపురంలో గడప గడపకూ..

బిక్కవోలు: మండలంలోని రంగాపురం గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు రంగాపురం సర్పంచ్ గండికోట వీరభద్రరావు శనివారం తెలిపారు. కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని కోరారు.

వేంకటేశ్వరునికి పంచామృతాభిషేకాలు



ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి వారు

పెదపూడి: మండలంలోని సంపర వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రావణ మాసం చివరి శనివారం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు ఖండవిల్లి హనుమంతాచార్యులు స్వామివారికి పంచామృతాభిషేకాలు, విశేష పూజలు, అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. అనంతరం స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామిని దర్శించుకున్నారు.

కృష్ణభగవానుడికి అభిషేకాలు



శ్రీకృష్ణునికి అభిషేకాలు నిర్వహిస్తున్న ఆలయ అర్చకులు

రంగంపేట: మండలంలోని వడిశలేరులో కొలువైయున్న శ్రీదేవి-భూదేవి సమేత భజేనారాయణస్వామి దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా కృష్ణుడికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు చిలకమర్రి మురళీకృష్ణమాచార్యులు, శ్రీనివాచార్యులు ఆధ్వర్యంలో శ్రీకృష్ణునికి పంచామృత అభిషేకం, అష్టోత్తర శతమానార్చన పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు శ్రీకృష్ణ భగవానుడిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మావిరెడ్డి వీర్రాజు, హనుమంతు పాల్గొన్నారు.

టీడీపీ నేతల ఆందోళన

రాజానగరం/మధురపూడి: టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడి అరెస్టు వ్యతిరేకంగా నియోజకవర్గంలోని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు పలువురిని అరెస్టు చేశారు. సూర్యారావుపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆందోళన చేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేసి రాజానగరం స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిని వ్యక్తిగత పూచీపై వదిలేశారు.

కొవ్వొత్తుల ర్యాలీ

చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా శనివారం కోరుకొండలో టీడీపీ నాయకులు కొవ్వొత్తులతో ర్యాలీ చేశారు.

టీడీపీ నాయకుల నిరసన

అనపర్తి: అవినీతి కుంభకోణంలో మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు అరెస్ట్ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు శనివారం మండలంలోని రామవరం వద్ద రాజానగరం-పెడపర్తి రోడ్డుపై కొద్దిసేపు బైఠాయించి నిరసన తెలియజేశారు.

సదా మీ సేవకై..



జి.మామిడాడలోని సచివాలయం-4

- సచివాలయాలతో ప్రజలకు మేలు
- ముంగిటకే చేరుతున్న పథకాలు

పెదపూడి: ప్రజల సేవకు సచివాలయాలు వచ్చాయి.. అందరికీ పథకాల అందజేతకు ఎనలేని సేవలందిస్తున్నాయి.. అర్హత ఉంటే చాలు ముంగిటకే పథకాలు అందుతున్నాయి.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామ సచివాలయాల వ్యవస్థ పురుడు పోసుకుంది. ప్రతి రెండు వేల మంది జనాభాకు ఒక సచివాలయం చొప్పున ఏర్పాటు చేశారు. ఆయా చోట్ల పది నుంచి 12 శాఖల అధికారులను నియమించారు. పెదపూడి మండలం**లో 18 పంచాయతీలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో 20 గ్రామ సచివాలయాలు ఏర్పాటయ్యాయి. మొత్తం 188 మంది సచివాలయ సిబ్బంది సేవలు అందిస్తున్నారు. వీటికి అనుబంధంగా మొత్తం 367 మంది వలంటీర్లు పనిచేస్తున్నారు. గతంలో సంక్షేమ పథ**కాలు, ఇతర ప్రభుత్వ పనుల నిమిత్తం మండల కేంద్రాలకు పరుగులు తియ్యాల్సి వచ్చేది. టీడీపీ హయాంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగుల పింఛన్ల కోసం జన్మభూమి కమిటీలను ప్రసన్నం చేసుకోవాల్సి ఉండేది. దళారులను ఆశ్రయించి పథకాలు పొందాల్సి వచ్చేది. వీటికి చెక్ పెడుతూ సీఎం జగన్ తీసువచ్చిన సచివాలయాలు సకల సేవలకు వేదికగా నిలుస్తున్నాయి.

పథకం	లబ్ధిదారులు	పొందిన లబ్ధి రూ.లలో
కల్యాణమస్తు	22	14,00,000
సామాజిక పింఛన్లు	10,243	66,20,09,900
కాపునేస్తం	1486	6,66,37,000
జగనన్న చేదోడు	364	85, 83,023
నేతన్న నేస్తం	11	72,0000
చేయూత	3491	37,90,33,455
వాహనమిత్ర	362	1,22,80,000
అమ్మఒడి	6509	34,39,45,000
విద్యాదీవెన	2383	9,36,58,296
వైఎస్సార్ ఆసరా	14686	39,07,17,393
సున్నా వడ్డీ	15526	5,59,40,800
రైతు భరోసా	8651	33,74,63,500
ఈబీసీ నేస్తం	903	1,77,75,000
మత్స్యకార భరోసా	16	5,10,000
వసతి దీవెన	1907	7,05,88,715
సున్నా వడ్డీ పంట రుణాలు	4320	1, 23,81,287
పంటల బీమా	8515	33,75,30,098
ఇన్‌పుట్ రాయితీ	6061	9,78,11,560

కార్యాలయాల చుట్టూ తిరగకుండా..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో ఇంటి ముంగిటకే పథకాలు అందుతున్నాయి. సచివాలయాల వద్దే అన్నిరకాల సేవలు పొందే విధంగా మార్పులు చేశారు. ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు ఇక్కడే అందిస్తున్నారు. అర్హులకు సకాలంలో పథకాలు అందించేందుకు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు కృషి చేస్తున్నారు. పూర్తి పారదర్శకంగా పనులు చేస్తున్నారు.

నిరీక్షించాల్సిన బాధ తప్పింది



సచివాలయ వ్యవస్థతో అన్ని రకాల సేవలు అందుతున్నాయి. గతంలో పథకాలు, ధ్రువపత్రాలు పొందాలంటే మండల కేంద్రాల్లో కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేది. అయినా నిరీక్షించాల్సిన పరిస్థితి ఉండేది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుణ్యమా అని వలంటీర్ల ద్వారా సచివాలయంలోనే దరఖాస్తులు చేస్తుంటే పథకాలు, సర్టిఫికెట్లు వెంటనే అందిస్తున్నారు.

– డి.రత్నంరాజు, పెద్దాడ

వెంటనే ధ్రువపత్రాల జారీ



చేయూతకు సంబంధించి కుల, ఆదాయ ధ్రువపత్రాలను సచివాలయం నుంచి వెంటనే పొందాను. గతంలో మండల కేంద్రం లోపి కార్యాలయాల్లో దరఖాస్తు చేసి అవి తీసుకోవడానికి తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు వలంటీర్ల ద్వారా వెంటనే అన్ని సేవలు పొందుతున్నాం. నా భర్తకు పింఛన్ కూడా ప్రతి నెలా ఒకటిన తెల్లవారుజామున ఇంటికి తెచ్చి ఇస్తున్నారు.

– పి.సూర్యకాంతం, పెద్దాడ

చట్టానికి ఎవరూ అతీతులు కాదు

- అవినీతి గుర్తించాకే చంద్రబాబు అరెస్ట్
- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

అనపర్తి: చట్టానికి ఎవరూ అతీతులు కాదని చంద్రబాబు అరెస్టునుద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నో కుంభకోణాలకు పాల్పడ్డారన్నారు. టీడీపీ హయాంలో తీసుకొచ్చిన స్కిల్ డెవలప్‌మెంట్‌లో వందల కోట్ల అవినీతి జరిగిందంటూ అందిన ఫిర్యాదులపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పూర్తి స్థాయి విచారణకు ఆదేశించారన్నారు. దర్యాప్తు సంస్థల విచారణలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అవినీతికి పాల్పడడంతో పాటు కొన్ని షెల్ కంపెనీల ద్వారా హవాలా రూపంలో విదేశాలకు సొమ్ము మళ్లించినట్లు గుర్తించారన్నారు. అందుకే సీఐడీ పోలీసులు చంద్రబాబును అరెస్ట్ చేశారన్నారు. టీడీపీ నాయకులు చంద్రబాబు అరెస్ట్‌ను చూపి ప్రజల్లో సానుభూతి పొందేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. ఈ అరెస్ట్ వెనుక రాజకీయ దురుద్దేశం ఉందంటూ టీడీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ఆయన ఖండించారు. అనపర్తి పర్యటనకు వచ్చిన చంద్రబాబు తనపై నిరాధారమైన అనేక అవినీతి ఆరోపణలు చేశారని, చంద్రబాబు తనపై చేసిన ఆరోపణలు నేడు గురివింద సామెతను గుర్తుకు తెస్తున్నాయన్నారు. సమావేశంలో పార్టీ అనపర్తి, బిక్కవోలు, పెదపూడి మండల కన్వీనర్లు సత్తి రామకృష్ణారెడ్డి, పోతుల ప్రసాదరెడ్డి, గుత్తుల రమణ, పార్టీ గ్రామ కమిటీ కన్వీనర్ నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి చిర్ల వీర్రాఘవరెడ్డి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు ఎస్ఎస్, జిల్లా కార్యదర్శి తాడి సూరారెడ్డి, పార్టీ నాయకులు నల్లమిల్లి వెంకటరెడ్డి, సత్తి హరిప్రసాదరెడ్డి, సత్తి వెంకటరెడ్డి, రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, వల్లభశెట్టి రామసతీష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను ఆదరించండి



రంగాపురంలో లబ్ధిదారుడితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- రంగాపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం

బిక్కవోలు: పేద ప్రజలకు నిరంతరం సంక్షేమ పథకాలందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లోనూ ఆదరించాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం రంగాపురంలో ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గత నాలుగేళ్లగా ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరించి బ్రోచర్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా అధికారం చేపట్టినప్పటి నుంచి పార్టీలకతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించారన్నారు. పథకాలన్నీ ఇలాగే పేదలకు అందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గండికోట వీరభద్రరావు, వైస్ ఎంపీపీ బుద్దాల కన్నారావు, ఉప సర్పంచ్ శాంతికుమారి, నియోజకవర్గం ప్రచార కమిటీ చైర్మన్ రొంగల అప్పాజీ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతుల ప్రసాద్‌రెడ్డి, ముప్పిడి మురళీకృష్ణ, నక్క వీర వెంకటరమణ, ఇజ్జిన లలిత కుమారి, సాగి రాజేష్, కేతా అప్పన్నబాబు, బత్తిన రాజు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టు సమంజసమే

వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యుడు వినయ్‌తేజ



వినయ్‌తేజ

మధురపూడి: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడి అరెస్టు సరైనదే అని వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యుడు కంటే వినయ్‌తేజ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేసుల విషయంలో కోర్టుల నుంచి స్టేలు తెచ్చుకుంటూ, శిక్షల నుంచి తప్పించుకుంటున్న చందబాబు తేలు కుట్టిన దొంగలా దొరికిపోయాడన్నారు. చంద్రబాబు చీకటి సామ్రాజ్య పతనం ఖాయమన్నారు. చంద్రబాబు తన సొంత మామను మనోవేదనకు గురి చేసి అతని చావుకు కారకుడయ్యాడని తేజ దుయ్యబట్టారు. పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

తప్పు చేస్తే శిక్ష తప్పదు

సీతానగరం: చట్టానికి ఎవరు చుట్టం కాదని, స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో తప్పు చేసిన చంద్రబాబుకు శిక్ష తప్పదని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. వైఎస్సార్ సీపి సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు పెదపాటి డాక్టర్‌బాబు, మండల ఆర్బీకే చైర్మన్ వలవల వెంకట్రాజు (తోటలో రాజు), మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కోండ్రపు ముత్యాలు తదితరులు శనివారం విలేకర్లతో మాట్లాడారు. స్కామ్‌లు చేసేవారు ఎంతటివారైనా శిక్షతప్పదన్నారు. బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ స్కాంలో ఇరుక్కుని శిక్ష అనుభవిస్తున్నారని గుర్తు చేశారు. తమిళనాడులో కూడా ఇటువంటి స్కామ్‌లతో జైలుకు వెళ్లిన నాయకులు ఉన్నారన్నారు. రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో బోగస్ సెల్ కంపెనీల ద్వారా రూ.వందల కోట్లు ప్రజా ధనాన్ని కాజేసిన చంద్రబాబును అరెస్ట్ చేయడం సరైనదే అన్నారు. తాను నిప్పు అని చెప్పుకునే చంద్రబాబు ఇప్పుడు తుప్పుగా మిగిలారని ఎద్దేవా చేశారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం



బాలికలకు ఆరోగ్యం - పరిశుభ్రతపై అవగాహన కలిగిస్తున్న డాక్టర్ హేమనళిని

రాజానగరం: పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలని, ముఖ్యంగా కౌమార దశకు చేరుకున్న బాలికలు ఈ విషయంలో మరింత జాగ్రత్త తీసుకోవాలని డాక్టర్ హేమనళిని సూచించారు. మండలంలోని రాధేయపాలెంలో కౌమార దశ బాలికలకు, యువతులకు 'ఆరోగ్యం – పరిశుభ్రత' పై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. డాక్టర్ వినయ్ సుంకర ఫౌండేషన్ (దివాన్‌చెరువు) సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై బాలికలను చైతన్యపరిచారు. గర్భిణులకు సరైన నిద్ర, పౌష్టికాహారం, ప్రసవానంతరం నవజాత శిశువుకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ సుంకర వెంకటేశ్వరరావు, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

ముంపు... ముమ్మందు ఉండదిక

- సమస్య పరిష్కారానికి శాశ్వత చర్యలు
- రూ.50 కోట్లతో డ్రైన్ల నిర్మాణం
- రూ.7 కోట్లతో షిర్డీసాయి మార్గ్ కాలువ పనులు



శ్యామలా సెంటర్‌లో డ్రైనేజీని పరిశీలిస్తున్న కార్పొరేషన్ కమిషనర్ దినేష్‌కుమార్ తదితరులు



గోకవరం బస్టాండ్ రోడ్డులో ప్రధాన కాలువ నిర్మాణం

సీటీఆర్ఐ: చినుకు చికాకు రప్పిస్తోంది.. ముంపు సమస్యను వెంట తీసుకొస్తుంది.. జిల్లా కేంద్రం రాజమహేంద్రవరంలోని పలుచోట్ల ఈ సమస్య తీవ్రంగా ఉంది.. నగరంలో ప్రధాన డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడమే దీనికి కారణం. కొన్నిచోట్ల డ్రైనేజీలు శిథిలం కావడం, మరి కొన్నిచోట్ల చిన్నగా ఉండడం సమస్యను పెంచుతోంది. ఈ డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించే దిశగా నగరపాలక సంస్థ కార్యాచరణ సిద్ధం చేసింది. కొన్నిచోట్ల కాలువలను వ్యాపారులు పూర్తిగా ఆక్రమించారు. వీటిపై వ్యాపార సంబంధమైన వస్తువులు, ఫ్లెక్సీ బోర్డులను ఏర్పాటు చేశారు. డీలక్స్ సెంటర్, శ్యామలా థియేటర్, స్టేడియం రోడ్డులో వ్యాపార సంస్థలు కాలువలను పూర్తిగా మూసివేస్తూ మెట్లను నిర్మించారు. దీంతో వర్షం పడినప్పుడు ముంపు నీరు కాలువల నుంచి వెళ్లడానికి అవకాశం లేకుండా పోతోంది. కాలువలపై ఏర్పాటు చేసిన మెట్లను పూర్తిగా తొలగిస్తేనే కాని అక్కడ మురుగు, వర్షం నీరు వెళ్లే పరిస్థితి లేదు. ఈ సమస్యలపై కార్పొరేషన్ కమిషనర్ దినేష్‌కుమార్ స్పందించారు. గురువారం స్వయంగా ఆయన ఈ పనులను పరిశీలించారు. సూపరింటెండెంట్ ఇంజినీర్ జి.పాండురంగారావు, మున్సిపల్ ఆరోగ్య అధికారి డాక్టర్ ఎ.వినూత్న, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శేషగిరిరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ప్రకాశరావు, శానిటరీ సూపర్‌వైజర్ శ్రీనివాస్, సహాయ ఇంజినీర్లకు కమిషనర్ దినేష్ కుమార్ డ్రైనేజీ పనులకు సంబంధించి పలు సూచనలు చేశారు.

శరవేగంగా పనులు

స్థానిక డీలక్స్ సెంటర్, శ్యామలా థియేటర్ జంక్షన్‌లో జరుగుతున్న డిసిల్టేషన్ పనులు వేగంగా జరుగుతున్నాయి. నగరంలో రూ.50 కోట్లతో డ్రైన్లు నిర్మిస్తున్నారు. రూ.7 కోట్లతో షిర్డీసాయి మార్గ్‌లో కాలువ నిర్మాణం పూర్తి కావొస్తుంది. గుండువారి వీధి, శ్యామలా థియేటరు, డీలక్స్ సెంటర్, గోదావరి గట్టు ఆనుకున్న రోడ్లలో కాలువల ఆధునీకరణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. అమృత్ పథకంలో నిర్మించిన కాలువలను అనుసంధానిస్తూ రూ.96 లక్షలతో కాలువలను నిర్మిస్తున్నారు. శ్యామలా థియేటర్ సెంటర్‌లో కాలువలను ఆధునీకరించడానికి, సిల్టును ఎప్పటికప్పుడు సులువుగా తొలగించడానికి వీలుగా డ్రైన్లపై ఇనుప గ్రిల్స్‌ను ఏర్పాటు వేయడానికి రూ.2 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. త్వరలోనే వాటికి సంబంధించిన పనులు చేపడతారు. దేవీచౌక్ నుంచి గోకవరం బస్టాండ్ వెళ్లే మార్గంలో ప్రధాన కాలువను శరవేగంగా పూర్తి చేస్తున్నారు. 550 మీటర్ల పొడవున్న ఈ కాలువ కోసం రూ.1.7 కోట్లు ఖర్చు చేస్తున్నారు.

శాశ్వత పరిష్కారానికి చర్యలు



నగరంలో ముంపు సమస్య నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాం. ఇప్పటికే కొన్ని నిర్మాణంలో ఉండగా మరి కొన్నింటికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. ఆక్రమణలకు గురైన కాలువలపై నిర్మాణాలను తొలగించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాం. జరుగుతున్న పనులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాం. ప్రత్యక్షంగా చూసి అధికారులకు సూచనలు ఇస్తున్నాం.

– కె.దినేష్‌కుమార్, కార్పొరేషన్ కమిషనర్

వైభవంగా హనుమాన్ చాలీసా పారాయణ



దత్త ఆశ్రమంలో పారాయణ చేస్తున్న భక్తులు

రాజానగరం: జాతీయ రహదారిని ఆనుకుని ఆదికవి నన్నయ యూనివర్సిటీకి చేరువలో ఉన్న దత్త ఆశ్రమంలో శనివారం హనుమాన్ చాలీసా పారాయణ జరిగింది. రాజమహేంద్రవరానికి చెందిన ఎస్‌జీఎస్ భజనామృత సత్సంగం ఆధ్వర్యంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పారాయణ నిర్వహించారు. అనంతరం ప్రసాదం వితరణ చేశారు.

నేడు శివాలయ మండపం ప్రారంభం

గోకవరం: స్థానిక పర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన మండపాన్ని ఆదివారం ప్రారంభించనున్నట్టు కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మండపంలో వివిధ దేవతల విగ్రహాలను ప్రతిష్ఠిస్తామన్నారు. విగ్రహ ప్రతిష్ఠలో భక్తులు పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని కోరారు.

లోక్ అదాలత్‌లో 255 కేసుల పరిష్కారం

అనపర్తి: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 255 కేసులు పరిష్కారమైనట్లు లోక్ అదాలత్ అసిస్టెంట్ కె.శ్రీనివాసరావు తెలిపారు. న్యాయమూర్తి పి.చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ లోక్ అదాలత్‌లో 16 సివిల్ కేసులు, ఈపీ కేసులు 2, సీసీ ఎన్ఐ కేసులు 17, సీసీ ఐపీసీ కేసులు 68, ఎస్టీసీ కేసులు 152 మొత్తం 255 కేసులు పరిష్కారమైనట్లు తెలిపారు. ఈ కేసులకు సంబంధించి మొత్తం రూ.36,10,050 పరిష్కారమైనట్లు ఆయన తెలిపారు.

జగనన్న ప్రభుత్వంలో అర్హులందరికీ పింఛన్లు



కోటపాడులో పింఛన్లు అందజేస్తున్న అప్పారావు తదితరులు

రంగంపేట: జగనన్న ప్రభుత్వంలో అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేయడం ఎంతో హర్షించతగిన విషయమని మండల పరిషత్ విప్ సుంకర అప్పారావు అన్నారు. కోటపాడు గ్రామ సచివాలయం వద్ద కొత్త కోటపాడు, పాత కోటపాడు, రామేశంపేట, రామకృష్ణాపురం గ్రామాలకు నూతనంగా మంజూరైన పింఛన్లను సర్పంచ్ గవరసాని లక్ష్మీ దుర్గతో కలిసి ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గవరసాని రాజు, ఉల్లి సురేష్, సుంకర తల్లెమ్మ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో తనిఖీలు



గోకవరం ప్రభుత్వాస్పత్రిని పరిశీలిస్తున్న డీసీహెచ్ఎస్ సనత్‌కుమారి

గోకవరం: స్థానిక ప్రభుత్వాస్పత్రిని శనివారం డీసీహెచ్ఎస్ డాక్టర్ సనత్‌కుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల కోసం ఆస్పత్రికి వచ్చిన ప్రతి ఒక్కరికీ పూర్తి స్థాయిలో వైద్యం అందించాలని సిబ్బందికి సూచించారు. గర్భిణులకు అందుతున్న వైద్య సేవలు, ఆస్పత్రిలో సదుపాయాలను పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న భవనాన్ని పరిశీలించి త్వరితగతిన నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డాక్టర్ వనజ, ఆరోగ్య మిత్ర దాసరి కాశీ తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం డీవైఈఓగా నారాయణ



డీవైఈవోగా బాధ్యతలు స్వీకరిస్తున్న నారాయణ

కంబాలచెరువు: రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యాశాఖాధికారిగా ఈవీవీఎస్ నారాయణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. పశ్చిమగోదావరి జిల్లా ఓపెన్ స్కూల్ సొసైటీ కోఆర్డినేటర్‌గా ఆయన ఇప్పటి వరకూ పనిచేశారు. అక్కడి నుంచి రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యాశాఖాధికారిగా వచ్చారు. నారాయణను జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అబ్రహం, అర్బన్ రేంజ్ డీఐ బి.దిలీప్ కుమార్, ఏపీ ప్రధానోపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు కోలా సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు కేవీ రమణారావు, కార్యదర్శి మంగిన రామారావు, డీవైఈఓ కార్యాలయ సిబ్బంది అభినందించారు.